# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## పొలంలో పేలుడు.. వ్యక్తికి తీవ్రగాయాలు



కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

వ్యవసాయ పొలంలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా..కొటాలూరు పంచాయతీ ఎర్రమన్నుగు ంతలు గ్రామంకు చెందిన చిన్నతంబి (38)అనే వ్యకి ్త ఆదివారం పొలం వద్దకు వెళ్లాడు. అయితే ఒక్కసారిగా పొలంలో పేలుడు సంభవించడంతో అతని చేతి వేళ్లు, ఇతర భాగాలకు తీ వ్రగాయాలయ్యాయి. హుటాహుటిన చికిత్స నిమిత్తం అతన్ని పిఇఎస్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సిఐ శంకరయ్యగ్రామానికి చేరుకుని సంఘటనపై విచారించారు. అడవిపందుల దాడులు అరికట్టేందుకు నాటుబాంబులు ఏదైనా పెట్టడంతో పేలాయా లేదా ఇతర పేలుడు పదార్థాలతో పేలుడు సంభవించిందా అనే కోణంలో విచారణ చేపట్టారు.

## తిరుపతి పర్యటనలో సిఎం భద్రతపై పారాహుషార్ !

### పోలీసు అధికారులకు ఎస్పీ లంకెల దిశానిర్ధేశం

తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరు టపతి పర్యటనలో సంస్కృత విద్యాపీఠంలో జరిగే కార్యక్రమానికి విచ్చేస్తు టన్నందున ప్రతి ఒక్కరూ జాగరూకతతో మెలగాలని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశం చారు. క్రిందిస్థాయి నుండి పై అధికారి వరకు బాధ్యతతో విధులు నిర్వహించా లని పేర్కొన్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో ముందస్తుగా ఆదివారం ఉదయం తిరుపతిలోని హెలిపాడ్‌ను, సమావేశం జరిగే ప్రాంతాలను పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు.

# పేరుకే తిరుపతి జిల్లా... పెత్తనం చిత్తూరుదే!

### అడుగడుగునా జిల్లా అభివృద్ధికి అడ్డంకులు.. తెరపైకి మరో కొత్త జిల్లాల ప్రతిపాదనలు!!





తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :

గత ప్రభుత్వాల ఆధిపత్య పోరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన విషయం అందరికీ విధితమే. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రక్కన పెడితే ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆనాటి నుండి నేటి వరకు దయనీయంగా ఉందని చెప్పవచ్చు. మరోపక్క కొత్తగా వచ్చిన రాజకీయ నేతల పరిపాలన సౌలభ్యం కోసం ఏపీలో కొత్త జిల్లాల ప్రతిపాదనలు రావడం, గత ప్రభుత్వం హడావిడిగా చిత్తూరు ఉమ్మడి జిల్లాను చిత్తూరు, తిరుపతి రెండు జిల్లాలుగా విభజించారు. దీంతో చిత్తూరు జిల్లా పరిస్థితి పక్కన పెడితే తిరుపతి జిల్లా పరిస్థితి నేడు అగమ్య గోచరంగా తయారైందని చెప్పవచ్చు. ప్రధానంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి తిరుపతి జిల్లాగా మారిన తర్వాత పవర్ అంతా చిత్తూరు జిల్లాకే పరిమితం చేసి పేరుకు మాత్రమే తిరుపతి జిల్లాగా మార్పు చేసి తిరుపతి జిల్లా అధికార యంత్రాంగాన్నంత చిత్తూరు వైపు చూసే విధంగా గత ప్రభుత్వం విభజించి పాలించు పద్ధతికి శ్రీకారం చుట్టింది . దీంతో తిరుపతి జిల్లాకు వచ్చిన కొత్త కలెక్టర్లు, సబ్ కలెక్టర్ల పరిస్థితి పక్కన పెడితే కొత్త జిల్లా అధికార యంత్రాంగం, కలెక్టరేట్ జిల్లా అధికార సిబ్బంది పరిస్థితి అగమ్య గోచరంగా తయారయ్యిందని చెప్పక తప్పదు. తిరుపతి జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు తిరుపతి జిల్లాను అన్ని రంగాల్లో రాకెట్ వేగంతో అభివృద్ధి చేయాలన్న వారి ఆకాంక్షలకు అడ్డుకట్ట పడుతోంది. ఇప్పటికీ కూడా తిరుపతి జిల్లా అధికార యంత్రాంగం, వారి సిబ్బందికి సరైన వాహన సౌకర్యం , వసతి సౌకర్యాలు గాని ఏమీ లేవు. వారి సొంత డబ్బులను వెచ్చించి వాడుక వాహనాల్లో తిరుగుతూ చివరికి ద్విచక్ర వాహనాల్లో కొంతమంది అధికారులు తిరుగుతూ ఉద్యోగ బాధ్యతలను విధులను నిర్వహిస్తున్న దయనీయ పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాకుండా పేరుకు మాత్రమే తిరుపతి జిల్లాలో పనిచేస్తూ పెత్తనమంతా చిత్తూరు జిల్లాకే ఇవ్వడంతో చివరికి వారికి నెలసరి జీతభత్యాలు, అన్ని రకాల వసతి సౌకర్యాలు కూడా సరైన సమయానికి కూడా రాకపోవడంతో వారి నెలసరి కుటుంబ బ్రతుకు బండి లాగలేక అప్పులు చేయాల్సిన దయనీయ పరిస్థితి చోటు చేసుకోవడంతో వారి బాధలను ఎవరికి చెప్పేదో తెలియక దిక్కు దోచని స్థితిలో తిరుపతి జిల్లా యంత్రాంగం వారి క్రింది స్థాయి సిబ్బంది ఉన్నారంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. మరోపక్క ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి, కాణిపాకం లాంటి పుణ్యక్షేత్రాలకు వస్తున్న జాతీయ, కేంద్ర, రాష్ట్ర, మంత్రులు నిత్య ప్రోటోకాల్స్ , సభలు సమావేశాలు, కాన్ఫరెన్స్ లతో జిల్లా యంత్రాంగం నరక వేదన అనుభవిస్తూ ఉన్నత అధికారుల ఆదేశాలను తు .చ తప్పకుండా అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ను చీల్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు వెంటనే స్పందించి తిరుపతి జిల్లాకు సర్వహక్కులు కల్పించి వారికి రావాల్సిన ఇవ్వాల్సిన అన్ని సర్వ హక్కులు రవాణా, వసతి సౌకర్యాలు కల్పిస్తే జిల్లా అధికారి అగ్రరాంగం సిబ్బంది తిరుపతి జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లకు పూర్తి స్థాయిలో సహకారం అందించి తిరుపతి జిల్లాను ఏపీలో నెంబర్ వన్ స్థాయికి తీసుకుని వచ్చేందుకు జిల్లా యంత్రాంగం, సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఆదిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తుందని మనమందరం ఆశిద్దాం.

## రంగులుమారుతున్న కొండలరాయుడి ఆలయం





ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ మహాద్వార గోపురంపై టీటీడీ ఏర్పాటుచేసిన రకరకాల విద్యుత్దీపాలు పలు రంగులు మారుతున్నాయి. ఈ కాంతులీనుతున్న ఆలయాన్ని భక్తులు విశేషంగా తిలకించి ఫోన్‌లలు ఫోటోలు బందిస్తున్నారు.

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల

### కాషాయవర్ణమైన

## మర్రిగుంట సర్కిల్....

### వైభవంగా అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ..

రేణిగుంట డిసెంబర్ 14 ప్రభాతవార్త..





రేణిగుంట మండలం మరిగుంట జాతీయ రహదారి కూడలి మొత్తం ఆదివారం కాషాయవర్ణమైంది. అత్యం త వైభవంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఆ ప్రాంతమంతా కాషాయ పతాకాలు రెపరెపలాడాయి. ఉత్తరా ఖండ్ ముఖ్యమంత్రి బిజెపి సీనియర్ నాయకులు పుష్కర్ సింగ్ దామి దివంగత నేత వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఆయనకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బిజెపి నాయకులు మాజీ తిరుపతి ఎంపీ వరప్రసాద్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలతో వాజ్ పాయ్ కాంస్య విగ్రహాన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. వేదికపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించి వాజ్ పాయ్ మెమెంటోను బహుకరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ హరిప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు రాజారాయల్, నరేష్ రాయల్, పలువురు స్థానిక బిజెపి టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు. అనంతరం అటల్... మోడీ సుపరి పాలన బస్సు యాత్ర శ్రీకాళహస్తి వైపుకు సాగింది.

# తిరుపతి ఐఐటీలో స్పోర్ట్ష్ మీట్: విద్యార్థుల్లో జోష్

### సంప్రదాయ కళలు,క్రీడలకు ప్రాధాన్యత.. జ్యోతి వెలిగించిన డైరెక్టర్, అతిథి







క్రీడా బెలున్లను ఆకాశంలోకి వదలి పెడుతున్న దృశ్యం, పోటీల్లో సంప్రదాయ కర్రసాము

శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త

తిరుపతి ఐఐటిలో ఆదివారం క్రీడోత్సవం చోటు చేసుకుంది. ఇక్కడ హైదరాబాదు,చెన్నై ఐఐటిల సహకారంతో 58వ ఐఐటి స్పోర్ట్స్ మీట్‌కు శ్రీకారం చుట్టారు. డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రారంభమైన పోటీలకు అర్జున్ అవార్డు గ్రహీత సతీష్ శివలింగం హాజరయ్యారు. ఉదయం నుంచి ఐఐఇలో పండగ వాతావరణం చోటు చేసుకుంది.సిబ్బంది ఏర్పాట్లలో తలమునకలై ఉండగా విద్యార్థుల్లో క్రీడల జోష్ చోటు చేసుకుంది.ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ, అతిథి శివలింగంలు విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ ప్రసంగించారు.ప్రార్థనా గీతంలో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఐఐటి పతాకాన్ని ఎగురవేసారు. మార్చ్ ఫాస్ట్ బ్యాండ్ ప్రదర్శన నిర్వహించారు. కాగా ఈ పోటీలకు వచ్చిన 23 ఐఐటిల విద్యార్థులచే మార్చ్‌పాస్ట్ ఆకట్టుకుంది. క్రీడాకారులైన విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యత,ఆరోగ్యకరమైన పోటీ మనోవికాసానికి నిదర్శనంగా నిలిచింది.అలాగే వెరిటాస్ సైనిక్ స్కూల్ బ్యాండ్ దేశభక్తి,సంగీత ప్రదర్శనలతో ఆకర్షణీయంగా సాగింది.మశాల్ ప్రమాణ స్వీకారం,టార్చ్ వెలిగించటం ఫ్యాకల్టీ ప్రధాన కార్యదర్శి ఉదయ్, డీన్ ప్రొఫేసర్ ఎన్ఎస్ మూర్తి,క్రీడల అధికారి డాక్టర్ అయ్యప్పన్, కార్యదర్శి పవన్ పర్యవేక్షణలో డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ, అతిథి సతీష్ శివలింగంలతో నిర్వహించారు.తరువాత ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

**తిరుపతి ఐఐటికి గర్వకారణం: డైరెక్టర్ సత్యనారాయణ**

తిరుపతి ఐఐటి ఒక్కొక్క రంగంలో ఒక్కొక్క అడుగు ముందుకే టునుకుంటూ జాతీయ స్థాయిలో రాణించుటకు తమ వంతు కృషి చేస్తున్నామని డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ వివరించారు.ఇది న్యాయమైన పోటీ, గౌరవం. క్రీడాస్ఫూర్తి అంకితమని వివరించారు.ఆయన తన ప్రసంగంలో ఐఐటిలో మద్రాస్‌రోజులను,అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఇంటర్ క్రీడల విద్యకు మించి వ్యక్తిత్వాన్ని,జట్టు స్ఫూర్తి,సహనం, నాయకత్వాన్ని పెంపొందిస్తాయని వివరించారు.ఇక్కడ చెన్నై,హైదరాబాదు కలసి 58వ ఐఐటి ఇంటర్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించటం ద్వారా తమ ప్రతిభను చాటటానికి చక్కటి వేదిక అన్నారు.ఈ స్పోర్ట్స్ మీట్ సంస్థలో అభివృద్ధి చెందుతున్న క్రీడా సంస్కృతికి చక్కటి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా టెన్నిస్, చదరంగం, వెయిట్ లిఫ్టింగ్ పోటీలతో శ్రీకారం చుట్టారు.

## మహోన్నత నేత వాజ్‌పేయి

తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్త:



దేశంలో జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ స్వర్ణ చతుర్భుజి సృష్టికర్త,ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన రూపకర్త మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి మహోన్నత వ్యక్తి అని బిజెపి నేతలు కొని యాడారు. ఆయన క్యాంస విగ్రహావిష్కరణ ఆదివారం సాయంత్రం రేణిగుంటలో వైభవంగా జరిగింది. ఆవిష్కరణ అనంతరం వాజ్‌పేయి కాంస్యవిగ్రహం వద్ద బిజెపి జిల్లా నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, చంద్రారెడ్డి, భవానీశంకర్, మల్లారపు రవిప్రసాద్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి ,ఏవన్ మస్తాన్, శివ నివాళులర్పించారు. అటల్ బిహారీవాజ్‌పేయి ఆశయసాధన ప్రధాని మోదీతోనే సుసాధ్యమని అన్నారు.

## ఆన్‌లైన్ టిక్కెట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

కాణిపాకం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకుని త్వరితగతిన స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆలతయ ఈఓ. కె.పెంచల కిషోర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు క్యూలైన్లలో నిలబడి నగదు చెల్లించి టిక్కెట్లు తీసుకుంటున్నారని తెలిపారు.అయితే ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం క్యాష్‌లెష్ లావాదేవీలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. భక్తులు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు తీసుకుని వస్తే ఆలయం వద్ద ప్రత్యేక క్యూలైన్ల ద్వారా స్వామివారిని త్వరితగతిన దర్శనం చేసుకోవచ్చునని తెలిపారు. ఏపీ.టెంపుల్స్.ఏపీ.ఓఆర్జీ ద్వారా లాగిన్ అయి భక్తులు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే ప్రభుత్వం భక్తుల సౌకరా ర్యర్థం మనమిత్ర అనే వాట్సప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. ఇందులో అన్ని సేవల స్లాట్లను అందుబాటులో వుంచినట్లు తెలిపారు. 9552300009 నెంబర్‌కు వాట్సప్ నెంబరుకు హాయ్ పెట్టినట్లయితే దేవస్థానంకు సంభందించి అన్ని సేవల వివరాలు అందుబాటులో వుంటుందని తెలిపారు.

## ఆఫీస్‌కి పరిమితమైన అక్షర ఆంధ్ర

దొరవారిసత్రం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అక్షర ఆంధ్ర ఆఫీస్ కి అంకితం అవుతున్నాయి. గ్రామస్థాయిలో నిరక్షరా శులను గుర్తించి వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దడానికి ఏర్పాటుచేసిన అక్షరాంధ్ర పథకం డివి సత్రంలో అధికారుల నిర్ల క్ష్యంతో నీరుగారుతుంది. దొరవారి సత్రం మండలంలో 22 పంచాయితీలు ఉన్నాయి 2025 - 26 సంవత్సరానికి గాని అన్ని పంచాయతీల్లో నిరక్షరాశిని గుర్తించినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు. అయితే నిరక్షరాశులు అక్షరాసులుగా తీర్చిదిద్దడానికి కోట్ల రూపాయలు ఖర్చు ప్రభుత్వం వయోజన విద్యాశాఖ సంఘమిత్ర అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదేశాలను గ్రామస్థాయిలో అమలు చేయడంలో సంఘమిత్ర అధికారులు విఫలమైనారని అని పలువురు అంటున్నారు. 100 అక్షరాసులుగా ఉండడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకం కలగానే మిగిలిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

## విద్యను మించిన విజ్ఞానంతోనే న్యాయవిద్యకు సార్థకత

### విశ్రాంత జస్టిస్ దామా శేషాద్రి నాయుడు





తిరుపతి విద్య,డిసెంబర్ 14 ప్రభాత వార్త

వివిధ సాహిత్య విజ్ఞాన గ్రంధాలను పఠించి ఆకళింపు చేసుకోవడం ద్వారా చదువుకున్న న్యాయశాస్త్ర విద్యను మరింత సార్థకం చేసుకోవచ్చునని ముంబై హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది జస్టిస్ దామా శేషాద్రినాయుడు ప్రబోధించారు. తిరుపతిలోని డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ లో ఆవిష్కరణ, నైతికత, శ్రేష్ఠత లకు న్యాయశాస్త్రమే భావి దిక్సూచి అనే అంశం పై ఏర్పాటైన రెండు రోజుల జాతీయ సదస్సు ఆదివారం తో ముగిసింది. ఆ సందర్భంగా ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ ఆర్ తిప్పారెడ్డి నేతృత్వంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో జస్టిస్ శేషాద్రినాయుడు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఆ సమావేశంలో జస్టిస్ శేషాద్రినాయుడు మాట్లాడుతూ ఇంజనీరింగ్, మెడికల్ వంటి వృత్తిలో ఉన్నవారికి ఉండే వెసులుబాట్లు న్యాయవాద వృత్తిని విద్యను అభ్యసిం చిన వారికి ఉండవన్నారు. ఆ వృత్తుల్లో ఉన్నవారు తమ విధినిర్వహణలో ఎదుర్కొనే అవసరం లేని సవాళ్లు, ప్రశ్నలు న్యాయవాద వృత్తిని చేసేవారికి తొలి దశ నుంచే ఎదురవుతాయన్నారు. అప్పుడు వ్యక్తిగత నైపుణ్యం, విశ్వసనీయత, సహేతుక సమాధానం చెప్పే చాతుర్యం ఎంతో అవసరం అవుతాయన్నారు. ప్రతిరోజూ ఎదురయ్యే సవాళ్ళను అధిగమించడానికి ఎప్పటికప్పుడు ఎంతో మేధో మధనం చేయాల్సి ఉంటుందన్నారు. ఆ క్రమంలో కేవలం న్యాయ విద్యకు సంబంధించిన పుస్తకాలే కాకుండా వివిధ సాహిత్య విజ్ఞాన పుస్తకాలను అధ్యయనం చేయడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని చెబుతూ కొన్ని సాహిత్య ప్రధాన పుస్తకాలను గురించి చెప్పారు. ఆ అధ్యయనం ఆమూలాగ్రం చదివేంత కాకపోయినా మౌలికంగా అవగాహన పెంపొందించుకుని వ్యక్తిగత సమర్థతను పెంపొందించుకోడానికి తోడ్పడతాయన్నారు. సమావేశంలో రాష్ట్ర హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ వి ఆర్ కె కృపాసాగర్, ఎస్ కె యూనివర్సిటీ న్యాయశాస్త్ర పూర్వ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్ వి పుల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిజయ కుమార్ బెహ్రా , జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ అశ్వని పాల్గొన్నారు. జస్టిస్ శేషాద్రి నాయుడును లా ఇన్స్టిట్యూట్ తరపున డాక్టర్ తిప్పారెడ్డి, సతీమణి డాక్టర్ ఎ శారదమ్మలు ఘనంగా సత్కరించారు.

## ఆలయాభివృద్ధే లక్ష్యం:శివసేవకునికి పట్టాభిషేకం

### పరశురామేశ్వరుని ఆలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ఏర్పేడు(శ్రీకాళహస్తి రూరల్) డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఆయనకు పదవులున్నా లేకున్నా ఓ సామాన్యభక్తుని వలె పరశురామేశ్వరునికి సేవలందించటం నిత్యకృత్యం.ఈ నేపథ్యంలో వైకాపా పాలనలో ఐదేళ్ళ పాటు ఓ సామాన్యభక్తుని వలె స్వామి అమ్మవార్ల దర్శించుకునే వారు. 2014-2019లో ఈ ఆలయాభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి తన నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు గ్రామాల్లో చరిత్రాత్మక ఆలయమై గుడిమల్లం అభివృద్ధికి సంబంధించి తన ఆలోచనతలను మాజీ చైర్మెన్ బత్తలగిరి నాయుడుకు వివరించారు. ఆలయాభివృద్ధికి కట్టుబడి భక్తును ఆకట్టుకునే రీతిలో సేవలందిస్తున్న ఇఓ రామచంద్రారెడ్డిలను సమన్వయం చేసుకుంటూ ఆలయ ప్రగతికి సంబంధించి ప్రణాళికలు రూపొందించుకున్నారు. రాష్ట్ర ,కేంద్ర మంత్రులకు ఆలయ ప్రాశస్త్యంను వివరించారు. ఆలయ చైర్మెన్ పగాలు లేనపుడు ఇక్కడ అన్నదాన మండపం నిర్మాణానికి ప్రభుత్వంలో శాసన సభ్యుడు, ప్రైవేటు వ్యక్తులను విశాఖ పట్టణంలో కూడా కలసి గిరినాయుడు అభ్యర్థించారు. నిధులు సాధించారు.ఈ పనులు అమలు జరగాల్సి ఉంది. ఈ



పరశురామేశ్వరుని ఆలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ప్రమాణం చేసారు.వీరిలో ఐదుగురుమహిళలున్నారు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యులు ఇతర కార్యక్రమాల్లో ఉండటంతో మండల అధ్యక్షుడు నాగరాజునాయుడు పాల్గొన్నారు. వారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత వారికి ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

# ఏకగ్రీవంగా జిల్లా ఎన్జీఓ సంఘ ఎన్నికలు

## - జిల్లా అధ్యక్షుడిగా మరోసారి రాఘవులు ఎన్నిక

చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:
జిల్లా ఎపి నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ (ఎపిఎన్‌జిజిఒ) అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రస్తుత జిల్లా ఎన్జీఓ సంఘ అధ్యక్షులు రాఘవులు(జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఎన్జీఓ హోమ్‌లో శనివారం జిల్లా ఎపి ఎన్‌జిజిఒ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. జిల్లా ఎపిఎన్‌జిజిఒ సంఘ కార్యవర్గ ఎన్నికల్లో అసోసియేట్ అధ్యక్షుడిగా పిబి మురళీకృష్ణ(అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఏరియా ఆసుపత్రి, కుప్పం), ఉపాధ్యక్షులుగా బి.బాలసుబ్రమణ్యం(సీనియర్ అకౌంటెంట్, డిటిఒ, చిత్తూరు), టిఎన్ పురుషోత్తంరెడ్డి(సీనియర్ అసిస్టెంట్, డిటిసి కార్యాలయం, చిత్తూరు), పి.శ్రీనివాసులు(ఎటిఒ, ఇరిగేషన్ కార్యాలయం, పలమనేరు), బి.రవికుమార్‌నాయక్(ఐఎస్‌ఎ, ఆర్‌ఎల్‌యు, మెగిలి), ఎంఎస్ ప్రశాంత్(ఎఇఒ, వ్యవసాయశాఖ, పన్నూరు), మహిళా ఉపాధ్యక్షురాలు గా ఎ.చంద్రకళ(సీనియర్ అసిస్టెంట్, ప్రభుత్వ ఐటిఐ, బిఎన్‌ఆర్‌పేట), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్ఐ ప్రదీప్‌కుమార్(డిటిఒ, ఐటిఐ, చిత్తూరు), కార్యదర్శిగా కె.రమేష్(జూనియర్ అసిస్టెంట్, సిపిఒ కార్యాలయం, చిత్తూరు), సంయుక్త కార్యదర్శులుగా వివిఎస్.రెడ్డియ్యప్పన్(సీనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్), ఎన్.దాము(జూనియర్ అసిస్టెంట్, ప్రభుత్వ ఆసుపత్రి, చిత్తూరు), జి.సురేష్‌కుమార్(సూపరింటెండెంట్, ఆర్‌అండ్‌బి, చిత్తూరు), ఎ.మహేష్(వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, చిత్తూరు), ఎం.జ్యోతీశ్వరరెడ్డి(రికార్డ్ అసిస్టెంట్, పంచాయతీరాజ్, చిత్తూరు), మహిళా సంయుక్త కార్యదర్శిగా ఆర్.పూమాల(హెడ్ నర్స్, హెడ్‌క్వార్టర్ హాస్పిటల్, చిత్తూరు), కోశాధికారిగా ఎస్.మురళీ మోహన్(సీనియర్ అసిస్టెంట్, డిఇఒ కార్యాలయం, చిత్తూరు) ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా గుంటూరు జిల్లా ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా గుంటూరు జిల్లా ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ కార్యదర్శి శ్యామ్‌సుందర్ వ్యవహరించారు. అలాగే ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్‌రావులు వ్యవహరించారు.

***ఒక్క పోస్టుకే పోటీ నామినేషన్ ఆపై ఉపసంహరణ***

జిల్లా ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో కార్యదర్శి ఒక్క పోస్టుకే పోటీ నామినేషన్ దాఖలు కాగా ఆ నామినేషన్‌ను సైతం చర్చలు నిర్వహించి జిల్లా ఎపిఎన్‌జిజిఒ నాయకులు ఉపసంహరింపచేయడంతో జిల్లా ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. జిల్లా ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో కార్యదర్శి పోస్టుకు మహేష్, కె.రమేష్‌లు నామినేషన్లు దాఖలు చేయగా మిగిలిన ఆఫీసు బేరర్ పోస్టులకు ఒకొక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యింది. ఈ మేరకు జిల్లా ఎపిఎన్‌జిజిఒ సంఘ నాయకులు కార్యదర్శి పోస్టుకు నామినేషన్ దాఖలు చేసిన మహేష్, కె.రమేష్‌లతో చర్చించి మహేష్ నుండి నామినేషన్‌ను ఉపసంహరింపచేయడంతో కార్యదర్శిగా కె.రమేష్ ఏకగ్రీవం అయ్యారు. జిల్లా ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ పరిధిలో జిల్లా ఎపి ఎన్‌జిజిఒ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో పాటు తాలుకా ఎపిఎన్‌జిజిఒ యూనిట్లైన చిత్తూరు, బంగారుపాళ్యం, పలమనేరు, పుంగనూరు, కుప్పం, నగరి తాలుకా యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా ఎపిఎన్‌జిజిఒ కార్యవర్గ ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొని జిల్లా ఎపిఎన్‌జిజిఒ సంఘ కార్యవర్గంను ఎన్నుకోవాల్సి వుంటుంది. ఈ మేరకు జిల్లా ఎపిఎన్‌జిజిఒ సంఘ భవనంలో శనివారం జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసాయి.

## ఆహ్లాదకరంగా ప్రారంభమైన వసుంధర జలకన్య ఎగ్జిబిషన్



చిత్తూరురూరల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:
ప్రతి మనిషికి తన దైనందిత జీవితంలో వినోదం ఎంతో అవసరమని చిత్తూరు నగర మేయర్ అముద పేర్కొన్నారు. ఆర్టీసి కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన మల్లిమల్లి వసుంధర జలకన్య ఎగ్జిబిషన్‌ను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ సోదరుడు గురజాల జీవన్‌తో కలసి ఆదివారం సాయంత్రం మేయర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి యాంత్రిక యుగంలో ప్రతి వ్యక్తి తమ రోజువారి కార్యక్రమాలతో విసిగివేసారి పోతున్నారనీ, ఈ నేపథ్యంలో ప్రతి మనిషికి తగినంత విశ్రాంతితో పాటు వినోదం, వికాసం అవసరమన్నారు. అనంతరం నిర్వాహకులు మల్లికార్జున, లక్ష్మీపతిలు మాట్లాడుతూ చిత్తూరునగరం, పరిసర ప్రాంతాల ప్రజలకు అన్ని విధాల సౌకర్యవంతమైన స్థలంలో ఏర్పాటుచేసిన మల్లీమల్లీవసుంధర జలకన్య ఎగ్జిబిషన్‌లో నీటిలో ఈదుతూ సరికొత్త వినోదాన్ని పంచేలా ప్రత్యేకంగా జలకన్యలను ఏర్పాటుచేసామని, జెయింట్‌వీల్, కొలంబస్, డ్రాగన్ ట్రైన్, బౌన్సింగ్‌డాల్, నీటిపై కార్‌సవారి, తదితలర అమ్యూజ్మెంట్ ఎంతో వినోదాన్ని పంచుతాయన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ఎగ్జిబిషన్ వుంటుందని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకురాలు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:
ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు తప్పక హాజరు కావాలని, అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు అందరు హాజరై ప్రజల నుండి సమస్యలపైఅందినఅర్జీలనుపరిశీలించి వాటికి సత్వరం పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

## నేడు పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:
ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు హాజరై తమ సమస్యలను ఎస్పీ తుషార్ డూడి దృష్టికి తీసుకువస్తే వాటిని సత్వరం పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారు.

## ప్రభుత్వంపై పనిగట్టుకుని విషమ ప్రచారం

### - రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్



**చిత్తూరుహెల్త్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పని చేసే ప్రభుత్వంపై ప్రతిపక్ష వైకాపా నాయకులు పని గట్టుకుని విషమ ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీ సురేంద్రకుమార్ ధ్వజమెత్తారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి జరుగని నష్టం ఐదేళ్ళ పాటు రాష్ట్రానికి సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన సమయంలో జరిగిందన్నారు. ఆ ఐదేళ్ళలో రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రగతిని తిరోగమనం వైపు నడిచేలా వైకాపా చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో విధ్వంసక పాలనను అంగీకరించని ప్రజలు ఈ ఎన్నికల్లో కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకంను వమ్ము చేయకుండా సిఎం నారా చంద్రబాబునాయుడు అన్ని వర్గాల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఇమేజ్‌ను పెంచే చర్యలు తీసుకుంటున్న సిఎం నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి మరోసారి 2029 ఎన్నికల్లో ప్రజలు ఆదరించడానికి సిద్ధంగా వున్నారని ఆయన పేర్కొన్నారు.

## నేడు ఉచిత చక్కెర వ్యాధి శిబిరం

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త
కుప్పం ఏరియా ఆస్పత్రిలో సోమవారం కడ సహకారంతో ఉచిత చక్కెర వ్యాధి శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ తెలిపారు. ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 2గంటల దాకా ఈ శిబిరం జరుగుతుందన్నారు. రక్తంలో చక్కెర స్థాయి నిల్వలు, రక్తపోటు, ఫుట్ చెకప్ వంటి పరీక్షలునిర్వహించడంజరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హెల్మెట్ లేకుంటే ఇంధనం లేదు ప్రాణ భద్రతే లక్ష్యం - డీఎస్పీ



పుత్తూరు రూరల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:
పుత్తూరు పట్టణం, సబ్ డివిజన్ పరిధిలోని డిసెంబరు 15 తరువాత అన్ని పెట్రోల్ బంకుల్లో ద్విచక్రవాహన దారులకు పెట్రోల్‌పోసే సమయంలో, ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పని సరి అని పుత్తూరు డీఎస్పీ రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్విచక్రవాహన దారుడు హెల్మెట్ ధరించని పక్షంలో పెట్రోల్ సరఫరా చేయవద్దని, పెట్రోల్ బంకు నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి జరిమానా విధించబడతాయని హెచ్చరించారు. ఇది శిక్ష కోసం కాదు, ప్రజల ప్రాణ భద్రత కోసమేనని, తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు పేర్కొన్నారు. మా ఫైన్ కంటే మీ భద్రతే, మీ కుటుంబ భద్రతే మాకు ముఖ్యమని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ద్విచక్రవాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి పోలీసులకు, సమాజానికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పురిటి నొప్పులతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

**కేవీబీ పురం, డిసెంబరు 14 ప్రభాతవార్త:** కేవీబీ పురం మండలంలోని బైరాజుల కండ్రిగ పంచాయతీ బైరాజుల కండ్రిగ ఎస్టీ కాలనీ మినీ అంగన్‌వాడీ టీచరు సుజాత పని చేస్తుంది. ఆమె గర్భవతి కావడంతోకాన్పు కొరకు తన తల్లిగారి ఇంటికి చేరింది. దీంతో ఆమె పురిటి నొప్పులు వస్తున్న సందర్భంలో హఠాత్తుగా మరణం పాలైంది. సుజాతకు 6వ కాన్పు అని తెలిపారు. గతంలో ఆమెకు సంబంధించిన స్థానంలో ఒక బాబు నీటి తొట్టిలో పడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అంగన్‌వాడీ

## వైకాపా నూతన కమిటీల ప్రమాణస్వీకారం

కుప్పం,డిసెంబర్ 14 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుప్పం మండల నూతన కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం మండలంలోని పర్తిచేను గ్రామంలో మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎమ్మెల్సీ భరత్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, మాజీఎంపి రెడ్డెప్ప, పరిశీలకులు మొగసాల కృష్ణమూర్తి హాజరయ్యారు. కొత్తగా పార్టీ పదవులు చేపట్టిన వారితో ప్రమాణస్వీకారం అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర వన్నియకుల క్షత్రియ విభాగం కన్వీనర్ హెచ్ఎం శ్రీను, ఎంపిపి అశ్విని మురుగేష్, ప్రచార కార్యదర్శి జివిరమేష్, కౌన్సిలర్లు హఫీజ్, మోహన్‌రాం,గుడుపల్లె జడ్పీటిసి కృష్ణమూర్తి, గుడుపల్లె కన్వీనర్ రామకృష్ణ, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టళ్ల బలోపేతానికి చర్యలు

### - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

రామకుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్టళ్ల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బాలుర ఎస్సీ హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లోని మరుగుదొడ్లు, పరిసరాలు, గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో అందించే భోజనంపై ఆరా తీశారు. అనంతరం రామకుప్పం పోలీస్‌స్టేషన్‌లో సిసి కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎస్పై వెంకటమోహన్, నేతలు మునస్వామి, ప ట్ర నారాయణ, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, వెంకటరమణ, ఆనందరెడ్డి,కామరాజునాయక్,సీతాపతి, రామకృష్ణప్ప, రవిరెడ్డి, సత్తి, మంజునాథ్, మురళి పాల్గొన్నారు.

## ఊటీని తలపిస్తున్న కుప్పం

కుప్పం,డిసెంబర్ 14 ప్రభాతవార్త
తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న కుప్పం నియోజకవర్గం శీతాకాలంలో తమిళనాడులోని ఊటీని తలపిస్తోంది. కుప్పం ప్రాంతంలో మంచు ప్రభావం అధికంగా చూపుతోంది. ఈ ప్రభావం రాత్రిపూట, వేకువజామున మరీ ఎక్కువగా ఉంటోంది. దీంతో ఉష్ణోగ్రతలుసైతం 10-15డిగ్రీలకు పడిపోతోంది. చాలావరకు మంచు ప్రభావంతో రాత్రిళ్ల జనసంచారం సైతం చాలావరకు తగ్గింది. జనవరిమాసంలో మరింతగా మంచు ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.

## తెదేపా మైనార్టీ నూతన కార్యవర్గాల ఎన్నిక

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా జాకీర్‌ను ఎన్నుకున్నారు. అలాగే మున్సిపల్ మైనార్టీ అధ్యక్షుడిగా ఉమేర్ ఖాన్, ఉపాధ్యక్షులుగా జావిద్, ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శిగా మహబూబ్‌బాషా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మక్బూల్ బాషా, ఇస్మాయిల్ సమీర్, కార్యదర్శులుగా జహీర్ అహ్మద్,సలీంజావిద్,సయ్యద్ ఫయాజ్‌లను ఎన్నుకున్నారు. వీరినికడ సభ్యులు రాజ్‌కుమార్, షాదీఖానా ఛైర్మన్ సర్దార్ బాషా అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో నేతలు నబీ, జాలు, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు - కడ పి.డి.

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త
నియోజకవర్గస్థాయిలో ప్రతి సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను 14వతేది అనివార్య కారణాలచేత రద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు.

## అన్నదానానికి చాగంటి వితరణ



శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం చాగంటి చరణ్ రూ.50వేలు విరాళాన్ని అందించారు. శ్రీకాళహస్తీశ్వరా లయానికి సంబంధించిన గిరిప్రదక్షిణకు సంబంధించి చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాలు సమాచారం ఎంతో దోహదపడుతుంది.ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం చాగంటి చరణ్ తన బృందంతో కైలాసగిరి ప్రదిక్షణలో పాల్గొంటున్నారు.ఆదివారం ఇక్కడకు వచ్చిన ఆయన ఎంతో చక్కగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విరాళం ఇవ్వాలని ఎఇఒ మోహన్‌ను కోరారు. ఇక్కడ పథకాలు, అలాగే పరిపాలనను చక్కగా నిర్వహిస్తున్న ఇఒ డి.బాపిరెడ్డి తీరును అభినందించారు.చాగంటి చరణ్ విరాళాన్ని ఎఇఒ వమోహన్ ద్వారా దేవస్థానం అకౌంటెంట్‌కు అందించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పాతనేస్తాల అపూర్వ సమ్మేళనం

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



పాతనేస్తాల అపూర్వ కలయిక మండలంలోని శక్తిక్షేత్రం బోయకొండలో జరిగింది. స్థానిక ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుకున్న 1993-94పూర్వపు విద్యార్థులందరూ శక్తిక్షేత్రంలో కలుసుకొన్నారు. తొలుత అమ్మవారి దర్శనం చేసుకొన్నారు. ఒకచోట చేరుకొని భవిష్యత్తు కార్యచరణపై చర్చించుకొన్నారు. తమ సమూహంలోని మిత్రులు విద్య, వైద్యంతో సతమతమవుతుంటే వారందరికీ సాయం చేయాలన్న అంశాలపై చర్చించుకొన్నారు. అంతే కాకుండా సమాజ సేవకు పునరంకితమవుదామనుకొని వాగ్దానం చేసారు. చౌడేపల్లి ఉన్నతపాఠశాల 1993-94పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## శక్తిక్షేత్రంలో సాధారణంగా భక్తుల రద్దీ

బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 14 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది. రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణాల నుంచి యాత్రీకులు తరలివచ్చారు. కొండ దినాన్ని పురష్కరించుకొని ఆలయ అర్చక, వేదపండితులు అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఆలయ ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబర్ పర్యవేక్షణలో అధికార, అర్చక, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## క్రీడలతో ఒత్తిడులకు దూరం

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



క్రీడలతో ఒత్తిడులకు దూరంగా వుండవచ్చునని పుంగనూరు ఎంఇఒ నటరాజ అన్నారు. మండలం లోని దుర్గసముద్రం పంచాయతీ రాజులూరి వద్దగల కెపిఎల్ మైదానంలో పలమనేరు డివిజన్ స్థాయి ఉపాధ్యా యులకు క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. నిరంతర విద్యార్థిగా మానసికంగా శ్రమించే ఉపాధ్యాయులకు క్రీడలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. అనంతరం క్రికెట్ మ్యాచ్‌లు హోరా హోరీగాజరిగాయి. పలమనేరు డివిజన్‌లోని 10టీములకు చెందిన ఉపాధ్యాయ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సబ్సిడీతో ఉలవల పంపిణీ

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త
ఈనెల 15నుంచి సబ్సీడీతో ఉలవలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి మోహన్ కుమార్ తెలిపారు. మండలంలోని సేవా కేంద్రాల్లో 10కిలోలకు సబ్సీడీ పోను రూ. 112లు చెల్లించి తీసుకోవచ్చునన్నారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు నఖలు తీసుకొని రైతు సేవా కేంద్రాల్లో తీసుకోవాలన్నారు.

## ఉచిత నేత్ర చికిత్సా శిబిరానికి విశేష స్పందన

బైరెడ్డిపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:




మండలంలోని జడ్పి హైస్కూల్‌లో చెన్నై శంకర్ నేత్రాలయ మరియు మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 40మంది హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈరోజు కంటి శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారికి ప్రఖ్యాతి గాంచిన చెన్నై శంకర నేత్రాలయ హాస్పిటల్‌లో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. వీరందరికి ఉచితప్రయాణం, భోజనం, వసతి, మందులు అందజేయడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ డాక్టర్లు. మురళిక్రిష్ణ,శ్రీనివాసులు, రమణ, గంగాధరం, చంద్ర, చిన్నప్ప,జయరామి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో తిరుపతి ఎమ్మెల్యే

కాణిపాకం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:
తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,బోర్డు సభ్యులు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టోల్గేట్ వద్ద డ్రింక్ అండ్ డ్రైవ్ నడుపుతున్న వాహనాల తనిఖీ

పూతలపట్టు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



పూతలపట్టు పీలేరు జాతీయ రహదారి తిమ్మిరెడ్డిపల్లి వద్ద ఉన్న టోల్గేట్ సమీపన డ్రింక్ అండ్ డ్రైవ్ నడుపుతూ వాహనాలపై శనివారం రాత్రి 11 గంటలకు తనిఖీ సీఐ గోపి చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం సేవించి జాతీయ రహదారిపై విచ్చలవిడిగా వాహన నడుపుతున్న వారికి జరిమానా విధిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది ప్రమాదాలు జరిగిన సమయంలో కాళ్ల చెయ్యి విరిగి అవిటి వాడైతే జీవితాంతం తల్లిదండ్రులకు తీరని లోటుగా మిగల్చవద్దని, అది తెలుసుకొని ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందనిఅయినా హెచ్చరించారు. ప్రాణం విలువ తెలుసుకొని బుద్ధిగా మసులు కోవాలని ఆయన సూచించారు. మద్యం సేవించడం వలన అనారోగ్యం పాలై ఆసుపత్రి పాలైన సంఘటన కూడా ఎన్నో జరిగిందని ఆయన మద్యం సేవించే వారికి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రతినిత్యం రాత్రి సమయంలో అక్కడక్కడ జాతీయ రహదాలపై పోలీ సుల బృందాన్ని ఏర్పాటు చేసి అలాంటి వారిని చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

## నేటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో కెరీర్ ఫెస్ట్

చిత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం నుండి నాలుగు రోజుల పాటు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ ఫెస్ట్ నిర్వహించనున్నారు. అనంతరం ఈ నెల 20వ తేదీన జిల్లా స్థాయి కెరీర్ ప్రదర్శనను విద్యార్థులకు నిర్వహించనున్నారు. కెరీర్ ఫెస్ట్ కార్యక్రమంలో 6 నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు వివిధ రంగాలు, విభాగాల్లో వున్న విస్తృతమైన కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించబడుతుంది. కార్యాచరణ ఆధారిత అభ్యాస విధానంలో భాగంగా విద్యార్థులు కెరీర్‌కు సంబంధిత నమూనాలు, మాడ్యూల్స్ తయారు చేసి వివిధ వృత్తులు, అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్ అవకాశాలపై ఆసక్తికరంగా, ప్రాయోగికంగా తెలుసుకునే అవకావం విద్యార్థులకు కలుగుతుంది. ఈ కెరీర్ ఫెస్ట్ కార్యక్రమం సమగ్ర శిక్ష జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ చాయేంద్రకుమార్ సమన్వయంతో ఎపిసి వెంకటరమణ సహకారంతో రూపుదిద్దుకుని డిఇఒ కె.రాజేంద్రప్రసాద్ మార్గదర్శనంతో చేపట్టబడుతోంది.

## గిరిజన పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్

తొట్టంబేడు,డిసెంబర్ 14 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని తెలుగుగంగ కాలనీ కాంపస్‌లో ఉన్న గిరిజన బాలికల గురుకుల విద్యార్థులకు ఆదివారం హైకోర్టు అడ్వకేట్ రవి కుమార్ స్టడీ మెటీరియల్స్‌ను అందించారు. పదవతరగతి చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించుటకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్‌ను అడ్వకేట్ రవి కుమార్ అందించారు. నిరుపేద కుటుంబం నుంచి హైకోర్టు అడ్వకేట్ అయిన ర వి కుమార్ ప్రతి విద్యార్థి మంచి ర్యాంకులు సాధించి శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని కోరారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యార్థులు పరీక్షల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించుటకు చదివిన సిలబస్‌లో మనం ఏ స్థాయిలో ఉన్నామో అని పరీక్షించుకొనుటకు ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ మెటీరియల్ అందించి నిరుపేద విద్యార్థులకు సహకరించిన హైకోర్టు అడ్వకేట్ రవికుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.చదువు ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకొని ముందడుగు వేయాలని కోరారు.ఈ మద్దిమడుగు మునిరత్నం, కేశవులు,కొమ్మల సాయి, ఉపేంద్ర, జోసెఫ్, ఢిల్లిబాబు పాల్గొన్నారు.

# పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలు ఆలోచన విరమించాలి

## - 18న మెడికల్ కళాశాలల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన



చిత్తూరుహెల్త్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలు పిపిపి విధానంలో నిర్వహించాలని తలపెట్టిన కార్యక్రమంను విరమించాలని రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలు పిపిపి విధానం నుండి విరమింపజేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ఎదుట డిసెంబర్ 18వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా సిపిఐ కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులకు నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా కార్యక్రమంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వల్ల నిరుపేదలకు వైద్యం దూరమయ్యే ప్రమాదం వుందన్నారు. రాష్ట్రంలోని 10 నూతన మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటు పరం చేయడానికి జిఒనెం.590 జారీ చేయడం ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. పిపిపి విధానం వల్ల మెడికల్ కళాశాలల భూములు, భవనాలు, ఇతర వసతులు సుమారు 60 సంవత్సరాల పాటు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కె.శివారెడ్డి, ప్రొఫెసర్ కెవి రమణ, చిత్తూరు జిల్లా నుండి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సిపిఐ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రాణాలను హరిస్తున్న పుత్తూరు-చెన్నై జాతీయ రహదారి...!

నారాయణవనం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

పుత్తూరు-చెన్నై వయా నాగలాపురం జాతీయ రహదారి ప్రతి నిత్యం ఎదో ఒకచోట ప్రమాదాలు సంబవిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నది. పుత్తూరు నుంచి సత్యవేడు వరకు సుమారు 65 కిలోమీటరు దూరం వున్నది. ప్రతి నిత్యం వేలాదిమంది ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈ మార్గం ఇటీవల కురిసిన భారీ వర్షానికి తారు మొత్తం లేచిపోయింది. తారు లేచిపోవడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నది. పుత్తూరు మండలం బత్తవారికండ్రిగ నుంచి ఊతుకోట వరకు అలాగే ఊతుకోట నుంచి సత్యవేడు వరకు పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వుండడంతో వాహనచోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతూ ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నది.



ప్రధానంగా నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు మండలాల పరిధిలో ఈ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నది. గుంతల్లో వాహనాలను వదలడంతో ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకోవడం జరుగుతుందన్నది. దీంతో కాలినడకన, సైకిల్, మోటారుసైకిల్, కార్లలో వెళ్లే వారి వారే అధికంగా ప్రమాదాలకు

**అడుగుకో గుంతలతో నిత్యం ప్రమాదాలు**

గురై ప్రాణాలను వదిలేస్తున్నారు. మరి కొంతమంది అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అంగవైకల్యంతో నరకం అనుభవిస్తున్నారు. గతంలో పుత్తూరు నుంచి ఊతుకోట వయా సత్యవేడు వరకు రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతు చేయాలని ప్రజలు, వాహనచోదకులు వేడుకున్న పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిథులు స్పందించి జాతీయ రహదారికి మరమ్మతు పనులు చేయకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడం తప్పదని ఆందోళన వ్యక్త పరుస్తున్నారు. లేని పక్షంలోత్వరలో ఎద్ద ఎత్తున ఆందోళన దిగడానికి సిద్దంగా వున్నారు

# తిరుపతి డివిజన్

## భీమునిచెరువులో వ్యక్తి మృతికి జడ్పీటీసీ పరామర్శ

నారాయణవనం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :



మండలంలోని భీమునిచెరువు గ్రామంలో బాలిగాని కుమార్ ఆదివారం మృతి చెందారు. ఆయన మృతికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుమారుడు జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్ ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుమార్ కుటుంబసభ్యులను పరామర్శించి, దాహనక్రియలకు 20వేల ఆర్థిక సాయం అందించారు. ఆయనతో పాటు సుమన్‌కుమార్ అనుచరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మొట్టమొదటిసారిగా టర్ఫ్ ఫిచ్‌లపై సెలక్షన్స్

– అండర్ 12 ప్రబబుల్స్‌కు నాలుగు జట్లు ఎంపిక – మూడు డివిజన్ల నుంచి తుది జట్టు ఎంపిక చేస్తాం – అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, సతీష్ యాదవ్



***తిరుపతి క్రీడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు ఎప్పుడూ లేని విధంగా తిరుపతి డివిజన్ లో మొట్టమొదటిసారి టర్ఫ్ పిచ్ లపై సెలెక్షన్స్ నిర్వహించినట్లు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్(సిడిసిఎ) అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి సతీష్ యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానిక కరకంబాడి రోడ్డులోని సీవీ క్రికెట్ అకాడమీలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 12 క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్ లో తిరుపతి డివిజన్ నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో బ్యాటింగ్, బౌలింగ్, కీపింగ్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నుంచి నాలుగు టీమ్ లను ఎంపిక చేశారు. ఈ టీం లకు త్వరలో ప్రాక్టీస్ మ్యాచ్లు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు ఎప్పుడు లేని విధంగా మొట్టమొదటిసారిగా తిరుపతి డివిజన్‌లో టర్ఫ్ పిచ్ లపై సెలక్షన్స్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంవత్సరం ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి అన్ని ఫార్మేట్ లలో మహిళలు, పురుషుల జట్లు ఛాంపియన్లుగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు టర్ఫ్ పిచ్‌లను అందుబాటులోకి తీసుకురావడం వలన మరింతగా రాణించగలరని, తద్వారా ఉన్నత స్థాయి క్రికెట్ ఆడగలరని తెలిపారు. ఈ సెలక్షన్స్ ప్రక్రియలో ఎంపిక చేసిన నాలుగు జట్లకు త్వరలో ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించి ఒక జట్టు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిత్తూరు, మదనపల్లి డివిజన్లో ఎంపిక చేసిన జట్లకు మ్యాచులు నిర్వహించి చివరగా జిల్లా తుది జట్టును ఎంపిక చేయనున్నట్లు తెలియజేశారు. ఈ జట్టు ఏసిఏ ఆధ్వర్యంలో జరిగే డిస్టిక్ మ్యాచ్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలియజేశారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులందరూ ప్రాక్టీస్ మ్యాచులలో వారి ప్రతిభ కనబరిచి తుది జట్టులో స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ఈ ఎంపిక ప్రక్రియకు విష్ణు, రెడ్డి గిరీష్ సెలెక్టర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిడిసిఏ కోశాధికారి సీ.జే శివప్రసాద్, వైస్ ప్రెసి డెంట్ శ్రీధర్ కుమార్, జాయింట్ సెక్రటరీ కోలాహరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మురళి యాదవ్, ఎస్.రవి, వెంకట్ రమణ, దివాకర్, రాజేంద్ర ప్రసాద్ శర్మ, మార్కండేయులు, ప్రకాష్ నాయుడు, ఖాదర్ బాషా, సత్యశ్రీనివాసన్, నరసింహులు, కోచ్‌చిన్నబాబు, కపిల్, నవీన్‌ఉమామహేశ్వర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మన సంస్కృతి అవార్డుల ప్రదానోత్సవం

తిరుపతి విద్య,డిసెంబర్ 14 ప్రభాతవార్త



భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అన్నారు. మన సంస్కృతి రథోత్సవ వేడుకల్లో భాగంగా వర్సిటీలోని ఆడిటోరియంలో ఆదివారం జరిగిన మన సంస్కృతి అవార్డుల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. పద్మ అవార్డుల వేదికగా మారిన ఈ ఆడిటోరియంలో తెలుగు హిందీ ప్రతిభ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులు ప్రతిభా పురస్కారాలు అందుకోవడం అదృష్టం అన్నారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. భాగంగా ఈనెల 26 27 28వ తేదీల్లో ప్రాచీన భారతీయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు రానున్నానన్నారు. మన సంస్కృతి సంస్థ గత 25 ఏళ్లుగా తెలుగు హిందీ భాషాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె ఎస్ గ్రూప్ అధినేత బి.రూప్ కుమార్ రెడ్డి, మన సంస్కృతి సంస్థ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్, వే ఫౌండేషన్ అధినేత పైడి అంకయ్య, సమన్వయకర్తలు మహమూద్ అలీ, స్వాములు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల అధ్యక్షుడుగా రాజేష్

ప్రధాన కార్యదర్శిగా పివిఎస్ఎన్ రాజు

రామచంద్రాపురం, డిశంబర్ 14 ప్రభాతవార్త:





యుటిఎఫ్ మండల అధ్యక్షుడుగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా పివిఎస్ఎన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమ్మకండ్రిగ చేకూరు నాగమ్మ ఎర్రమ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, కార్యవర్గ సభ్యురాలు నిర్మల, గౌరవ అధ్యక్షుడు దండు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి పద్మజ హాజరయ్యారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడుగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా పివిఎస్ఎన్ రాజు, ఉపాధ్యక్షులుగా సిజి పరమేశ్వరీ, రామకృష్ణ, కోశాధికారిగా హరికృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపికైన మండల కమిటీని మండల గౌరవ అధ్యక్షుడు వై.జగన్నాధం, మండల కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ నాగేశ్వర్ నాయుడు అభినందించారు.

## నేడు పోలీస్ పిజిఆర్ఎస్ రద్దు

తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్త:



ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే పబ్లిక్ గ్రీవియన్స్ రీడ్రసల్ సిస్టం(ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)నేడు రద్దుచేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతిలో ప్రముఖుల పర్యటన కారణంగా ఈ కార్యక్రమం రద్దుచేయడం జరిగిందన్నారు. విధి నిర్వహణ కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకోవడమైందని, ఏదేని అత్యవసరం ఉంటే ప్రజలు తమకు సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లను సంప్రదించాలని ఎస్పీ లంకెల కోరారు.

## ఉపాధ్యాయుల క్రీడల పోటీలు ప్రారంభం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి డివిజినల్ లెవెల్ ఉపాధ్యాయుల క్రికెట్ క్రీడల పోటీలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీకాళహస్తి డివిజన్‌లోని 11 మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను శ్రీకాళహస్తిలోని విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో శ్రీకారం చుట్టారు. పోటీలను తిరుపతి జిల్లా విద్యాశాఖ, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా కెవిబిపురం మండల విద్యాశాఖాధికారి లక్ష్మీపతి, భాస్కర్, ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య, కృష్ణ, రవిచంద్ర హాజరయ్యారు. అన్ని మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఎవరు విజేత అవుతారో వారు జిల్లా పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. గతంలో విద్యార్థులకు మాత్రమే నిర్వహించే క్రికెట్ పోటీలను కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఉపాధ్యాయుల్లో కూడా జోష్ నింపటానికి ఆదేశించారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యం

వడమాలపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త:

ప్రమాదాలు నివారణే లక్ష్యంగా వాహ నాలకు రేడియం స్టిక్కర్లు అతికించే డ్రైవ్‌ని ఎస్వీ పురం టోల్‌ప్లాజా సిబ్బంది ఆదివారం నిర్వహించారు. స్కైలార్క్ ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్, రోడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ జాతీయ రహదారుల భద్రత కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు టోల్ ప్లాజా మేనేజర్ ఆకాష్ చౌహాన్, షిఫ్ట్ ఇన్‌చార్జిలు ప్రదీప్, ప్రకాష్‌లు తెలిపారు. ఆదివారం రేడియం స్టిక్కర్లు లేని ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు ఇలా ప్రతి వాహనానికి వీటిని అతికించారు. కార్యక్రమంలో టోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం, తాగి వాహనం నడపడం నేరం

***వరదయ్యపాల్యెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:***




హెల్మెట్ లేని ప్రయాణం, మద్యం తాగి వాహనం నడపడం నేరమని ఎస్ఐ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం వరదయ్యపాలెంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. వరదయ్యపాల్యెం పరిధిలోని డిసెంబర్ 15 తర్వాత అన్ని పెట్రోల్ బంకుల్లో ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోసే సమయంలో, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించని పక్షంలో పెట్రోల్ సరఫరా చేయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి ఫైన్లు విధించబడతాయని హెచ్చరించారు. ఇది శిక్ష కోసం కాదు, ప్రజల ప్రాణ భద్రత కోసమేనని, తిరపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు పేర్కొన్నారు. మా ఫైన్ కంటే మీ భద్రతే, మీ కుటుంబ భద్రతే మాకు ముఖ్యం అని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి పోలీసులకు, సమాజానికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## గోట్ ఇండియా టూర్‌కు శ్రీకాళహస్తి యువ క్రీడాకారులు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



గోట్ ఇండియా టూర్‌కు శ్రీకాళహస్తికి చెందిన యువ క్రీడాకారులకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అవకాశం కల్పించారు. విఐపి గ్యాలరీలో మెస్సి మ్యాచ్ చూసే అరుదైన అవకాశం కల్పించిన ఎంఎల్ఏ కల్పించటం పట్ల యువకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బొజ్జల రిషితారెడ్డి, సుధీర్‌రెడ్డి సోదరి పద్మ వారి పిల్లలతో కలసి మ్యాచ్ చూసే అవకాశం లబించిందని క్రీడాకారులు వివరించారు. గోట్ ఇండియా టూర్ సందర్బంగా హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ ప్రఖ్యాత ఫుట్ బాల్ మ్యాచ్‌కు అవకాశం కల్పిస్తామని ఇచ్చిన మాటను ఎంఎల్ఏ నిలబెట్టుకున్నారన్నారు. ఎంఎల్ఏ తన సొంత నిధులతో యువ క్రీడాకారులకు అవకాశం కల్పించారు. అలాగే హైదరాబాదులో ఎంఎల్ఏ సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తమ స్వగృహంలో అతిధ్యం అందించి తమ సొంత బిడ్డల కన్నా మిన్నగా చూసుకోవటం వారి ప్రేమా వాత్సల్యాలకు నిదర్శనం. ప్రపంచ స్థాయి ఆటగాడు లియోనెల్ మెస్సి ఆటను విఐపిల గ్యాలరీ నుంచి వీక్షించటం తమ అదృష్టం అని అది కల్పించిన ఎంఎల్ఏ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీపీ లక్ష్మిపతిరాజును సన్మానించిన టీడీపీ నాయకులు

విజయపురం, డిసెంబరు 14 ప్రభాతవార్త:



నూతనంగా ఎంపికైన ఎంపీపీ లక్ష్మిపతిరా జును ఆదివారం ఆయన స్వగృహం నెహ్రూ నగర్‌లో తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, టీడీపీ కార్యకర్తలు శాలువతో సన్మానించారు. ఆయనకు వైసీపీ ప్రభుత్వంలో అన్యాయం జరిగితే కూటమి ప్రభుత్వం న్యాయం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, కార్యకర్తలు ఆనంద్, జేమ్స్, పురుషోత్తం, రాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## షాలోమ్ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో స్త్రీల క్రిస్మస్ ఆరాధన వేడుకల

**తిరుపతి విద్య,డిసెంబర్ 14 ప్రభాత వార్త**



యూఏఈ దేశం బర్ దుబాయ్ నందు గల గ్రాండ్ ఎక్సల్ సర్ హోటల్ నందు యోహోవా షాలోమ్ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో జరిగిన స్త్రీల క్రిస్మస్ ఆరాధన వేడుకల కు బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసారు. రెవరెండ్ సంపద రావు ఆదిదల అధ్యక్షత వహించగా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ రత్నం ముఖ్య అతిథిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రసంగిస్తూ స్త్రీలకు బైబిల్ గ్రంధంలో ప్రత్యేక స్థానం ఉందని ఏసుప్రభు వారు ఈ లోకంలో ఉన్నప్పుడు ఆయన చనిపోయి మూడవ దినము తిరిగి లేపబడును అనే నమ్మకాన్ని ఒక్క మద్దలేని మరియ యు , మరియొక మరియయు సమాధి వద్ద నిరీక్షి ంచి ఉన్నారని, అప్పటికే ఏసుక్రీస్తు వారు తిరిగి లేచి అంతర్ధానమై నట్లు దేవదూతలు చెప్పడంతో అక్కడనుండి వచ్చేసారు. ఏసుక్రీస్తు మాటలను దృఢంగా విశ్వసించి అక్కడికి వచ్చి నిరీక్షి ంచిన వారు కేవలం స్త్రీలే అని అన్నారు. ప్రపంచంలో దైవభక్తి కలిగిన వారు అత్యధికంగా స్త్రీలే ఉన్నారని అన్నారు .స్త్రీల సమాజ కమిటీ టీం వారు ప్రత్యేకమైన పాటలు పాడి దేవునిని మహిమ పరిచారు, అనంతరం స్త్రీల కమిటీ వారితో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో సహాయ కాపరి నల్లి మోహనరావు, వడ్లమూడి జోసఫ్, స్త్రీల కమిటీ ఇంచార్జ్ ఇంజేటి మణి, యూత్ కమిటీ, స్త్రీల కమిటీ, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## మానస వీణకు మానవహక్కుల అవార్డు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త




శ్రీకాళహస్తికి చెందిన మానసవీణకు ప్రతిష్ఠాత్మక మానవ హక్కుల జాతీయ అవార్డు వరించింది. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆమెను ఔరంగా బాద్‌లో ఘనంగా సత్కరించారు. మహారాష్ట్రలోని ఔరంగా బాద్‌జిల్లాలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించిన నిర్వహించిన భారత గౌరవ సామాజిక సేవా అవార్డును అ ందించారు. మానవ హక్కులకు సంబంధించి అ వగాహన కల్పించటంలో మానసవీణ ఎంతో కృషి చేసినట్లు అందుకు గుర్తింపుగా అవార్డును అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మానసవీణ మీడియాతో మాట్లాడుతూ ఈ గౌరవాన్ని అందుకోవటం తనకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ గౌరవం శ్రీకాళహస్తి పట్టణాని దన్నారు. సేవలను గుర్తిస్తున్న జాతీయ అధ్యక్షులు అన్సార్, రాష్ట్ర అధ్యక్షులుమస్తాన్‌కు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాళహస్తికి చెందిన యువతికి అవార్డు లభించటంతో పట్టణ వాసులు పలువురు ఆమెను అభినందించారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో రేణిగుంట జట్టు విన్నర్స్..

రేణిగుంట, డిసెంబర్ 14 ప్రభాతవార్త.




రేణిగుంట రైల్వే ఇన్స్టిట్యూట్లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో హోరా హోరీగా పోరాడి రేణిగుంట ఫుట్బాల్ (ఫ్రెండ్స్ ఫైవ్) జట్టు విన్నర్స్ ట్రోఫీని దక్కించుకొని 12వేల రూపాయల నగదును జాప్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వంగపరపు ప్రభాకర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 14 టీములు పాల్గొన్నాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో రేణిగుంట జట్టు (ఫ్రెండ్స్ ఫైవ్) తమ సమీప జట్టు చెన్నై జట్టు (పొల్ 5)పై విజయం సాధించింది. నిర్వహకులు రైన్, హర్ష, అభి, పొలు రేణిగుంట జట్టును రెఫ్రీ ఆదేశాల మేరకు విన్నర్స్ గా, చెన్నై జట్టును రన్నర్స్ గా ప్రకటించారు. రన్నర్స్ కు రన్నర్స్ ట్రోఫీతో పాటు 7వేల రూపాయల నగదు అందజేశారు. బహుమతులు పంపిణీ కార్యక్రమంలో జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి మణి, జాప్ జిల్లా గౌరవాధ్యక్షుడు వరప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ముని రామ్, జాకేష్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించిన వాహన చోదకులకు చాక్లెట్లు

శ్రీకాళహస్తి,డిఃసెంబర్ 14 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో సోమవారం నుంచి అమలు కానున్న హెల్మెట్ ధరింపుకు సంబంధించి వాహనదారుల్లో అవగాహన కల్గించుటకు సిఐలు ప్రకాష్‌కుమార్, తిమ్మయ్య, నాగార్జున్‌రెడ్డిలో ఎవరి పరిధిలో వారు విస్తృతంగా అవ గాహన కల్గిస్తున్నారు. ముఖ్యంగా కూడలి ప్రాంతాలు, పెట్రోల్ బంకుల వద్ద తిష్టవేసి ప్రచారం నిర్వహి స్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తీసుకుంటున్న చర్యలతో వాహన చోదకులు సహకరించాలని సూచిస్తున్నారు. హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపటం వల్ల ప్రాణ హాని ఉండదని వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి పట్టణ సిఐ ప్రకాష్‌కుమార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆయన వినూత్నంగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడుపుతున్న ద్విచక్రవాహన దారులకు చాక్లెట్లు ఇచ్చి అభినందిస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఇతరులకు సూచిస్తున్నారు. సోమవారం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి జరిమానాలనుంచి కాపాడుకోవాలని ఆయన సూచించారు.

## గ్రంథాలయ చైర్మన్ నియామకం పట్ల హర్షం.. గాలి మురళి నాయుడు

తొట్టంబేడు డిసెంబర్ 14 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆశీస్సులతో పదవి పొందడం హర్షణీయమని మురళి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మురళి నాయుడు మాట్లాడుతూ ఎంతోమంది పార్టీలో ఉండి పార్టీని ఉపయోగించుకొని పార్టీ మారిన వారిని చూడడం జరిగిందనీ పార్టీ కోసం నిరంతరం సేవ చేస్తున్న గురవారెడ్డి సేవలను గుర్తించి పదవిని ఇవ్వటం కార్యకర్తల పట్ల పార్టీకి ఉన్న గుర్తింపు అభినందించతగినదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, సంద్ర మహేష్ నాయుడు, బింగి సుబ్బు, బొర్రా గిరి, మెరిమి మణి, బింగి పాల్గుణ, భింగివంశీ, వెంకటేష్, పల్లిపాటి పరశురాం, చంద్ర, రాపూరు దశరథ, శనగ వెంకటరమణయ్య తదితరులు ఏపీ సీడ్స్ సర్కిల్ వద్ద గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు.

## బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్‌ను కస్టమర్ల చేత ఆవిష్కరణ

తిరుపతి విద్య, డిసెంబర్ 14 ప్రభాత వార్త



భారతదేశంలోని విభిన్న వివాహ సంప్రదాయాలు, సంస్కృతి, భావోద్వేగాలను ప్రతిబింబించే 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తిరుపతి షోరూంలో కస్టమర్ల చేత ఘన ంగా ఆవిష్కరించారు. ప్రపంచం లోనే అగ్రగామి బంగారు, వజ్రాభరణాల రిటైల్ సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, భారతీయ వధువుల సంప్రదాయాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఈ ప్రచారాన్ని నిర్వహిస్తోంది. బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్‌లో దేశవ్యాప్తంగా 22 మంది వధువులు, 10 మంది ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తిరుపతి షోరూంలో డిసెంబర్ 12, 2025 నుంచి జనవరి 18, 2026 వరకు 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' ప్రత్యేక ప్రదర్శన నిర్వహిం చనున్నారు. బంగారం, వజ్రాలు, రత్నాలతో రూపొందించిన ఆకర్షణీయమైన వివాహాభరణాల కలెక్షన్లు ఇందులో అందుబాటులో ఉంటాయి. ఈ ప్రదర్శన సందర్భంగా కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్లను కూడా ప్రకటించారు. అన్ని బంగారం, అన్కట్ మరియు రత్నాల ఆభరణాల తయారీ చార్జీలపై 30 శాతం వరకు, వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఆఫర్లు జనవరి 18, 2026 వరకు చెల్లుబాటు అవుతాయని తెలిపారు.

# పోలీసుల నిర్లక్ష్యం...రోగులకు తప్పని తిప్పలు

సత్యవేడు, డిసెంబరు 14 ప్రభాతవార్త:

సత్యవేడు కమ్యూనిటీ ప్రభుత్వాస్పత్రి మార్గంలో పరిశ్రమలకు వెళ్లే ద్విచక్రవాహన దారులు ఇరుక్కు మార్గానికి అడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తూ ఉండడంతో 104,108 ఎమర్జెన్సీ వాహనాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని స్థానికులు గగోలు పెడుతున్నారు. ఇచ్చట వాహనాలు నిలపరాదని పోలీసు వారు హెచ్చరిక బోర్డులు పెట్టినా ఆ హెచ్చరికను కూడా లెక్క చేయకుండా ఆ మార్గానికి అడ్డంగా ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేస్తూ ఉండడంతో అత్యవసరం 108 వాహనానికి తరచూ అంతరాయం కలుగుతున్నదని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తద్వారా అత్యవసర వాహనానికి అంతరాయం కలిగిస్తున్న ఈ ద్విచక్రవాహన దారులపై పోలీసులు నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని




ఆస్పత్రి వస్తున్న వందలాది మంది రోగులు, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు ఆస్పత్రి సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాస్పత్రికి వెళ్లే మార్గంలో ఇరువైపులా ద్విచక్రవాహనాలు నిలుపుతున్నారని దానిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలంటూ పలుమార్లు పోలీసులకు విన్నవించినా ఇప్పటి వరకు ఆ ద్విచక్రవాహన దారులపై కఠినమైన చర్యలు తీసుకోకుండా పోలీసు వారు చోద్యం చూస్తున్నారంటూ ఆస్పత్రికి వస్తున్న వందలాది మంది రోగులు ఆస్పత్రి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరితై 108 వాహనానికి అంతరాయం కలిగిస్తూ ఉండడం వల్ల ఏదైనా ప్రాణపాయం జరిగితే కాని పోలీసు వారు స్పందించరేమో అన్న విధంగా గట్టిగానే విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎస్ఐ చొరవ చూపి వాహన దారులు అక్కడ పార్కింగ్ చేయకుండా భారీ జరిమానా విధించి పోలీసు శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## దుప్పట్లు పంపిణీ

తిరుపతి కలెక్టరేట్ , డిసెంబర్ 14 ప్రభాతవార్త :



తిరుపతి నగరంలోని అలిపిరి, రుయా ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని నగర పరిధిలోని ప్రధాన ఫుట్ పాత్ లపై ఉన్నటువంటి నిరాశ్రయులకు ఆదివారం జనసేన నాయకులు చెరుకుల నీలాద్రి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అతనితోపాటు మిత్ర బృందం పాల్గొన్నారు.

# రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ గూడూరు యూనిట్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా మల్లికార్జున, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రామయ్యలు

### నూతన కమిటీ ప్రత్యేకంగా అభినందించిన తిరుపతి జిల్లా ఎన్నికల అధికారులు



గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, గూడూరు యూనిట్ నూతన కమిటీ ఎన్నిక తిరుపతి జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అన్ని పదవులకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికైన వ్యక్తులు మూడు సంవత్సరాల కాల పరిమితితో పదవిలో కొనసాగుతారు. రెవెన్యూ సర్వీసెస్ గూడూరు యూనిట్ నూతన అధ్యక్షుడుగా కోట డిప్యూటీ తాహసిల్దార్ ఏ మల్లికార్జున, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చిట్టమూరు తాహసిల్దార్ ఎస్.రామయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా డక్కిలి డిప్యూటీ తాహసిల్దార్ సందీప్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ సి. హెచ్.మధులత, జూనియర్ అసిస్టెంట్ జి.శివ శంకర్ రాజులు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా వాకాడు ఆర్ఐ డి. అఖిల్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా చిల్లకూరు ఆర్ ఐ జి.వందన, ఆఫీస్ సబార్డినేట్ ఏ పద్మావతి, జూనియర్ సహాయకులు ఎన్ మహేష్, కోశాధికారిగా గూడూరు రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కే.బి.ఎస్.చైతన్య, కార్యవర్గ సభ్యులుగా ఎం.ప్రసాద్, ఎం ప్రసాద్, ఆర్ఐ వై.ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీ చక్రి, వాకాడు జూనియర్ అసిస్టెంట్ జే.సాయి కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులను తిరుపతి జిల్లా అధ్యక్షులు సిద్ధాల శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి, ఎం అశోక్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ గోపినాథ్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ రూప్‌చంద్‌లు శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గూడూరు యూనిట్ కమిటీ భవిష్యత్తులో సంఘ బలోపేతం కోసం సమిష్టిగా సేవ చేస్తుందనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ తాము రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ సభ్యుల సమస్యలపై సమిష్టిగా కృషిచేసి వారికి సేవ చేసేందుకు అందుబాటులో ఉంటామన్నారు.

# గూడూరు డివిజన్

## జాతీయ స్థాయి కరాటే కుంగ్‌ఫూ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలు నిర్వహించారు. కరాటే మాస్టర్ హరి పర్యవేక్షణలో గూడూరు డివిజన్‌కు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. కోట మండలం విద్యా నగర్‌లోని శ్రీ విద్యావికాస్ పాఠశాల, బాలభారతి పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యావికాస్ పాఠశాల విద్యార్థిని ముప్పవరపు వెంకటలాస్య అక్షర కరాటేలు కటా విభాగంలో జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. మిగిలిన విద్యార్థులు కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారు. రెండు రాష్ట్రాల నుంచి సుమారు 5 వేలమంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు శ్రీ విద్యావికాస్ పాఠశాల యాజమాన్యం విద్యావికాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ ముప్పవరపు లీలామోహన్‌కృష్ణ తదితరులు కరాటే మాస్టర్ హరిని అభినందించారు.

## గూడూరు కోసం అందరూ పోరాడుదాం

కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త



తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపేందుకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పోరాడి సాధించుకుందామని గూడూరు జెఎసి కన్వీనర్ ధశరాదరామిరెడ్డి అన్నారు. ఆదివారం కోటలోని రెడ్డి కళ్యాణమండపంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు, మైనార్టీ బ్రహ్మణ, మీడియా ,ప్రతినిధులు, రాజకీయ నాయకులతో సమావేశం జరిగింది. దశరాధరామిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచార సభల్లో నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లు ప్రజాలకు హామీ ఇచ్చరని ఆయన గుర్తు చేశారు.గూడూరును జిల్లా చేయాలని లేని పక్షంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపేందుకు అలుపెరగని శాంతియితంగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.నూతనంగా కన్వనర్ పునబాక జనార్దన్, కో కన్వీనర్ ఊయాలరామకృష్ణరావు, జాయింట్ సెక్రటిరిగా సాయి హేమంత్,సెక్రటిరిగా మీజారు మాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటిరి మీజారు మల్లికార్జున్‌రావు,కోశాధికారి జిమ్మి ప్రసాద్,యుటిఎఫ్, మండలశాఖ అధ్యక్షులు మువ్వలమనోహర్,ముటిఎఫ్ సీనియర్ నాయకుడు జన్దానం,తదితరులు పాల్గొన్నారు.

### విధులు సక్రమంగా నిర్వహించని

## సచివాలయ ఉద్యోగులపై చర్యలు

### - ఎంపీపీ తనుజా రెడ్డి

వెంకటగిరి, డిసెంబర్ 14, ప్రభాతవార్త




సచివాలయ ఉద్యోగులు కచ్చితంగా సచివాలయాలకు వెళ్లి హాజరు వేసుకోవాలని ఎంపిపి తంబిరెడ్డి తనుజా రెడ్డి తెలిపారు. వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. సచివాలయ ఉద్యోగులు కార్యాలయానికి రావడం లేదని పలువురు సర్పంచులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సచివాలయ ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయానికి వచ్చి తంబు వేసుకొని తర్వాత క్యాంపులు వెళ్లాలని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు క్యాంపులు పేరుతో విధులకు గైర్హాజరవుతున్నట్లు చెప్పారు. ఆర్డబ్ల్యూఎస్‌కు చెందిన నిధులు వెనుతిరిగి వెళ్లే వరకు ఏం చేస్తున్నారని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు పై ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు ఆ నిధుల ద్వారా పనులు ఎందుకు చేయించలేదని ఏఈ పై మండిపడ్డారు. కాంట్రాక్టర్‌కి ఇస్తే చేయలేదని చెప్పడంతో ఆ విషయాన్ని మా దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఎంపీడీవో తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తెలిపారు. కాగా కే ఉపర్పల్లి ప్రాథమిక పాఠశాల వద్ద తాగునీటి బోరు లేనందు వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుధాకర్ అధికారులు దృష్టికి తీసుకొని వచ్చారు. సమస్యను పరిష్కరిస్తామని ఎంపీపీ తెలిపారు. అమ్మ పాలెం సర్పంచి మస్తాన్ మాట్లాడుతూ సమావేశానికి అధికారులు రానందున సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదని తెలిపారు. మండలంలో యూరియా కొరత ఎక్కువగా ఉందని చెప్పారు. యూరియాను డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. హౌసింగ్ అధికారులు కూడా రానందువల్ల గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని చెప్పారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పెంచలయ్య, ఎంపీటీసీలు శ్రీదేవి, నీటిపారుదల శాఖ బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## తిన్నెలపూడిలో రోడ్లకు మరమ్మతులు



కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

కోట మండలం తిన్నెలపూడి పంచాయతీలో ఇటీవల వర్షాల కారణంగా రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సూచనల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు గండవరం సుష్మారెడ్డి ఆదివారం గ్రామంలోని దళితవాడలో ఉన్న నాలుగు ప్రధాన రోడ్లకు మరమ్మతులు చేయించారు. బురదలో నడవలేక ఇబ్బందులు పడుతున్న దళితవాడ ప్రజలు తాత్కాలిక మరమ్మతులతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుష్మారెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపటి నుంచి వేంకన్న ఆలయంలో ధనుర్మాస పూజలు ఆరంభం



నారాయణవనం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని టిటిడి అనుబంధ ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు చంపకవల్లీ సమేత పరాశారేశ్వరుడు, ఆంజ నేయుని ఆలయం, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, సముదాయం శక్తి వినాయక, మరగవదల్లీ సమేత అగస్తీశ్వరుడు, అవనాక్ష మ్మ ఆలయాల్లో 16వతేది మధ్యాహ్నం 1.23 నుంచి ధనుర్మాసం(పీడనెల) పూజ లను నిర్వహించడం జరుగుతుందని టిటిడి ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. రేపటి నుంచి నెల రోజుల పాటు ధనుర్మాస పూజలు జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 5గంటలకు నిర్వహించే సుప్రభాత సేవలకు ప్రత్యాన్మయంగా తిరుప్పావై ప్రవచనం జరుగు తుందన్నారు. వచ్చే నెల జనవరి 15వ తేది వరకు సుప్రభాత సేవకు బదులు తిరుప్పావై ప్రవచనం జరుగుతుందన్నారు.

## కృషి పట్టుదలతో విద్యలో రాణించాలి

శ్రీసిటీ, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మేము చదువుకునే రోజుల్లో ఇన్ని అవకాశాలు లేవు. ప్రస్తుతం కంప్యూటర్ విద్య, ఆన్లైన్ విద్య, చాట్ జిపిటి లాంటి టూల్స్, ప్రముఖుల ప్రసంగాలు అందుబాటులో వున్నాయి" వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు రాణించాలంటూ ప్రఖ్యాత టాక్ షో ప్రయోక్త, సాహితీ వేత్త కిరణ్ ప్రభ విద్యార్థులకు సూచించారు. శనివారం సాయంత్రం శ్రీసిటీ సమీపంలోని ఇరుగుళం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రత్యేక ప్రసంగం చేశారు. విద్యార్థి జీవితానికి క్రమశిక్షణే పునాదని, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని ఆయన ఉద్ఘోధించారు. కష్టపడి చదవడం, లక్ష్యసాధనలో పట్టుదల, సమయపాలనతోనే విద్యలో రాణించవచ్చని సూచించారు. మత్తు పదార్థాలు, అసభ్య ప్రవర్తన, సమయ వృథా చేసే అలవాట్లను దూరం పెట్టి సృజనాత్మకతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. మొబైల్ ఫోన్లను అతిగా వాడొద్దని, విద్యకు అవసరమైన అంశాల కోసమే దానిని వినియోగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని శ్రీసిటీ ఫౌండేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఫౌండేషన్ తరచుగా ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విద్య, క్రమశిక్షణ, విలువలపై దృష్టి పెట్టే ప్రసంగాలు, వర్క్‌షాప్‌లు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తోంది. సమాజానికి ఉపయోగపడే పౌరులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన గనులు

### విశ్రాంత ఎంఈఓ తోట వెంకటేశ్వర్లు

వెంకటగిరి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



పట్టణంలో తూర్పు వీధిలో ఉన్న మహాత్మా గాంధీ శాఖ గ్రంథాలయంలో విద్యార్థుల్లో పఠన అలవాట్లను పెంపొందించేందుకు వి లవ్ రీడింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సులోనే పుస్తకా లతో స్నేహం చేయడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. పుస్తక పఠనం విద్యార్థుల జ్ఞానం, భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తిని పెంపొం దిస్తుందని పేర్కొన్నారు.ఆర్కే స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, వెంకటగిరి నుండి 15 మంది విద్యార్థులు పాల్గొని గ్రంథాలయంలోని వివిధ పుస్తకాలను ఆసక్తిగా చదివారు. విద్యార్థులకు పఠన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు గ్రంథాలయ వినియోగ విధానాన్ని వివరించారు. ఆర్కే స్కూల్ ఉపాధ్యాయులు, గ్రంథాలయ అధికారి తాటిశెట్టి లీలావతి పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి రీడింగ్ ప్రోగ్రాములు విద్యార్థుల్లో పుస్తకాల పట్ల ఆసక్తిని పెంచి, గ్రంథాలయాన్ని నిరంతరం వినియోగించేలా చేస్తాయని తెలిపారు.

## భూమన కరుణాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర పబ్లిక్ వింగ్ జనరల్ సెక్రెటరీ దొడ్డారెడ్డి మురళి రెడ్డి

తిరుపతి హెల్త్, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి ఇంచార్జ్ అభినయ రెడ్డి సూచనలతో రాష్ట్ర పబ్లిక్ వింగ్ జనరల్ సెక్రెటరీగా దొడ్డారెడ్డి మురళి రెడ్డిని నియమించిన సందర్భంగా ఆదివారం చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ జాయింట్ సెక్రెటరీ చాంద్‌బాషా, టౌన్ ఉపాధ్యక్షులు ధన శేఖర్, డివిజన్ ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, వార్డు నాయకులు వెంకట ముని, దొడ్డారెడ్డిమునికృష్ణారెడ్డి, జితేందర్, సుధా యాదవ్, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణం సంకటం

కోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

కోట మండలంలో వాహనచోదకులకు మళ్లీ కష్టాలొచ్చాయ్. ఆర్అండ్‌బి రహదారులు నరకప్రాయంగా మారుతున్నాయి. ప్రధానంగా కోట నుంచి చిట్టమూరు మండలం మెట్టు వరకు ఆర్అండ్‌బి రహదారులు అధ్వానంగా ఉన్నాయి. గత వైసీపీ పాలనలో గుంతలను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అక్కడక్కడ గుంతలు పూడ్చారు. మొంథా, దిత్వా తుపానుల కారణంగా కురిసిన వర్షాలతో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారింది. విద్యానగర్‌లోని ప్రకాశం కాలనీ ఎదుట తేలికపాటి వర్షానికే రెండు అడుగుల మేర నీళ్లు నిలిచిపోతున్నాయి. అంతేకాకుండా ఇసుక, గ్రావెల్ టిప్పర్లు రాకపోకలు సాగించడంతో మరింతగా రోడ్లు ధ్వంసమయ్యాయి. ఆర్అండ్‌బి అధికారుల తీరు పట్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## కుప్పం కుర్రాడు దర్శకుడిగా 'తిమ్మరాజుపల్లి టి.వి.'

### - వెండితెరకు డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న మునిరాజు !!

### - నటుడు కిరణ్ అబ్బవరం నిర్మాత.. కుప్పం ప్రాంతంలోనే షూటింగ్ !!





కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

వెండితెరగా పిలుచుకునే సినిమా రంగంలో కుప్పం ప్రాంతంకు చెందిన కుర్రాడు దర్శకుడిగా పరిచయమవుతున్నాడు.ఇతని తొలి చిత్రానికి ప్రముఖ నటుడు కిరణ్ అబ్బవరం నిర్మాతగా వ్యవహరిస్తుండడం విశేషం. సినిమా చిత్రీకరణ దాదాపు కుప ్పం పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరించారు. ఫిబ్రవరి 2026లో ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా దర్శకుడిగా, రచయిత, ఎడిటర్‌గా పరిచయమవుతున్న కుప్పం కు ర్రాడు వి.మునిరాజు 'ప్రభాతవార్త'తో ముచ్చటించారు. విశేషాలివీ.. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ తిమ్మరాజుపల్లికి చెందిన వి.మునిరాజు కుప్పంలోనే డి గ్రీదాకా చదువుకుని అనంతరం సినిమా రంగంపై ఆసక్తితో హైదరాబాద్ వెళ్లిపోయారు. అక్కడ ఆన్‌లైన్ ఎడిటర్‌గా పనిచేయడంతో పాటు మనవి ఆలకించరారండి అనే చిత్రానికి ఎడిటర్‌గా పనిచేశారు. అనంతరంప్రముఖ నటుడు కిరణ్ అబ్బవర ంను కలిసి తన వద్దగల గ్రామీణ నేపథ్యం,ప్రేమకథ, గ్రామాల్లో 1990నాటి పరిస్థితులతో కూడిన కథను వివరించడంతో ఆయన ఒకే చెప్పేశారు. దీంతో వి.మునిరాజు దర్శకుడిగా తన సొంత ఊరు పేరితే 'తిమ్మరాజుపల్లి టివి' సినిమా మొదలైంది. 1990ల ప్రాంతంలో పెద్దగా టివిలు ఉండని గ్రామాల్లో నాటి పరిస్థితులు, పల్లెటూరి ఆప్యాయతలు, అనుబంధాలను కథలో ప్రధానాంశంగాతీసుకున్నట్లు మునిరాజు చెప్పారు. ఈ చిత్రంలో హీరోగా సాయితేజ్, కథానాయికగా వేదజలంధర్, ముఖ్యపాత్రల్లో ప్రదీప్ కొట్టే, స్వాతికరిమిరెడ్డి నటిస్తున్నట్లు చెప్పారు. కో ప్రొడ్యూసర్‌గా తేజ వేల్పుచర్ల వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా చిత్రీకరించామని తప్పక ఘనవిజయం సాధిస్తామని దర్శకుడు మునిరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఇటీవలే ఈ చిత్రం నుంచి చిన్ని చిని ్న గుండెలోన చాలా ప్రేమేదాచినా అనే పాట విడుదలై

# నూతన టెక్నాలజీతో.. మెరుగైన దంత విద్యను అందించాలి

### స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్.వి. కుమార్

తిరుపతి విద్య,డిసెంబర్ 14 ప్రభాత వార్త



నూతన టెక్నాలజీతో మెరుగైన దంత విద్యను అందించాలి అని స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్.వి. కుమార్ అన్నారు. స్థానిక రేణిగుంట మార్గమధ్యంలో గల కృష్ణతేజ విద్యా సంస్థల్లో భాగమైన సికేఎస్ తేజ దంత వైద్య కళాశాల స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్విమ్స్ డైరెక్టర్– కమ్ వైస్ చాన్సలర్,ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డా. ఆర్.వి. కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి, సీ వి ఎస్ తేజా ట్రస్ట్ సభ్యులు సుమలత, కవిత, వరుణ్ సాయి, సాహితిలతో కలిసి కార్యక్రమానికి అధ్యక్షత వహించి పట్టభద్రు లైన విద్యార్థులను అభినందించారు. 20212022 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రధానం చేశారు. ముఖ్య అతిథి డా. ఆర్.వి. కుమార్ ను , చైర్మన్ చదలవాడ కృష్ణ మూర్తిని ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. రవీంద్ర రెడ్డి వార్షిక అకాడమిక్ నివేదికను ప్రవేశ పెట్టడంతో పాటు పట్టభద్రులైన విద్యార్థులతో వృత్తి నైతిక ప్రమాణ స్వీకారం చేయించారు. డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ దంత వైద్యం సున్నితమైందని, మనిషి ఆకారానికి కొత్తం దాన్ని ఇస్తాయని, నూతన టెక్నాలజితో యువ డాక్టర్లు మెరుగైన వైద్యాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మనిషి శరీరంలో ఎక్కడైనా ఆపరేషన్ చేయవచ్చు కానీ దంతాలకు ఆపరేషన్ చేయడం అతిముఖ్యమైందని, దంతాలు బాగుంటేనే మాట్లాడటం, తీనడం జరుగుతుందని అలాంటి దంతవైద్య విద్యను అభ్యసించడం అదృష్టమని, ఆంధ్ర ప్రదేశ్‌లో వైద్య రంగంలో కొత్తపుంతలు తొక్కుతుందని అన్నారు.విద్యార్థులు నైతిక విలువలు, సేవాభావం, వృత్తిపరమైన నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రేరణాత్మక సందేశం అందిం చారు. విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన యువ దంతవైద్య డాక్టర్లకు అవార్డులు, నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్, వరల్డ్ పేథాలజీ విభాగాధిపతి డా. జి. శ్రీధర్,అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్నేహితులు , పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# పార్టీని నమ్ముకున్న వారికి దేశంలో సముచిత స్థానం

శ్రీకాళహస్తి డిసెంబర్ 14 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీ సీడ్స్ కూడలి వద్ద నూతనంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియమితులైన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మొదటిసారిగా శ్రీకాళహస్తి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏపీ సీడ్స్ కూడలి వద్ద రెడ్డివారి గురు వారెడ్డిని పార్టీ నాయకుల అభిమానులు గజ పూలమాల పూల కిరీటంతో పెద్ద ఎత్తున శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పెద్ద కేకుని ఏర్పాటు చేసి నాయకులతో కలిసి గురవారెడ్డి చేత కట్ చేసిఒకరికొకరు సంబరాలు నిర్వహించారు. అనంతరం నాయకులతో కలిసి గురవారెడ్డి పట్టణంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో యువత కమిటీలు అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా అధికార ప్రతినిధిగా తంబళ్లపల్లి నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా మైదుకూరు పార్టీ పరిశీలకుడిగా యువగళం యాత్రలో పలు నియోజకవర్గాల్లో పరిశీల కుడిగా పనిచేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో వారి ఆశీస్సులతో నన్ను ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా ఎంపిక చేయడంతో వారికి పాదాభివందనం చేస్తున్నాను అన్నారు. ఈ నియామకానికి సహకరించిన జాతీయ ప్రధాన కార్యదర్శి సోదరులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జోన్ 4 పరిశీలకులు సోదరులు ఎమ్మెల్సీ శ్రీ రాం గోపాల్ రెడ్డి ,దీపక్ రెడ్డికు కృతజ్ఞతలు అదేవిధంగా జిల్లాలో ఉన్న కూటమి శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి కిషోర్ రెడ్డి ,వెంకట సుధీర్ రెడ్డి జగన్మోహన్, మురళి,మోహన్థామస్ శ్రీనివాసులు, షాజహాన్ భాష మిగిలిన పేరుపేరునా శాసనసభ్యుల మిగతా నాయకుల సహకారంతో గ్రంథాలయ సంస్థను ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పదములో పనిచేస్తామన్నారు. డిజిటల్ గ్రంథాలయ వ్యవస్థను తీసుకురావాలని సంకల్పంతో ఉన్న నారా లోకేష్ బాబు ఆలోచన మేరకు గట్టిగా పనిచేసి ప్రజలకు పాఠకులకు ఉపయోగకరంగా గ్రంథాలయాలు తీర్చిదిద్దుతామని గురవారెడ్డి అన్నారు. రెడ్డివారి గురవారెడ్డి కి స్వాగతం పలికిన రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, సీనియర్ నాయకులు తొట్టెంబేడు మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ,సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పేట బాలాజీ రెడ్డి ,ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతు యువత మాజీ ఉపాధ్యక్షులు డి నాగేశ్వరరావు, ఏర్పేడు పిఏసిఎస్ అధ్యక్షులు కందాటి మహేష్ రెడ్డి ,రాష్ట్ర యువత మీడియా కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి, పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవల యాదవ్,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దొరై రాజు రెడ్డి,ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి మునయ్య,ఏర్పేడు మండల ఉపాధ్యక్షుడు ఎక్స్ సర్పంచ్ శివశంకర్ రెడ్డి ,టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు మురళి ,నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ ,పార్లమెంటు బీసీ నాయకులు ఎమ్మెస్ రెడ్డి ,శ్రీకాళహస్తి మండల బీసీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి , నాయకులు తులసి కుమార్ మహేష్ నాయుడు, నాగరాజ, రామచంద్రయ్య, సదా శంకర్ నాయుడు, ఎక్స్ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు భయా రెడ్డి, గిరి ,రమణ ,సోమశేఖర్ యాదవ్ ,సుబ్రహ్మణ్యం యాదవ్, ప్రవీణ్ వీరితోపాటు నియోజకవర్గ పొన్నెకుల క్షత్రియ ఎంప్లాయిస్ నాయకులు మస్తాన్ రెడ్డి కన్నెప్ప రెడ్డి ఏపీ సీడ్స్ కార్మిక నాయకులు మునయ్య వీరితోపాటు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొని ఘన స్వాగతం పలికారు..


**ANDHRA PRADESH STATE WAQF BOARD**

(4th Floor, Imdad ghar, Opp Head Post office, Kaleswararao Market, Vijayawada-1)

F.NO.02/NLR/M/2020 Date:10-12-2025

::NOTIFICATION::

The Waqf institutions namely jamia Masjid & Bada Ashurkhana (Peerla Chavidi) & Graveyard are situated at Venkatagiri Village & Mandal, Tirupati District (Erstwhile SPSR Nellore District) are notified Waqf and got Published in AP Gazette No.18-A, Dated 02-05-1963 at serial No.289 in page No.126 & 127 and read with addendum notification in AP Gazette No.4, dated : 23-01-1992.

A representation is received from Sri.V.V.S.R.Govinda Krishna Yachendra R/o. Venkatagiri (V&M),Tirupati District with a request to appoint him as Mutawalli to the subject institutions and its attached properties.

Therefore any person having claims / objections if any,may file before this office along with documentary evidence for appointment of Sri.V.V.S.R.Govinda Krishna Yachendra R/o. Venkatagiri (V&m) Tirupati District as Mutawalli for Jamia Masjid & Bada Ashurkhana (Peerla Chavidi) & Graveyard and its attached properties are situated at Venkatagiri Village & Mandal,Tirupati within a period of (15) days from the date of publication of this notification, otherwise the matter will be decided on merits on the basis of the documents available on record.

Sd/-
CHIEF EXECUTIVE OFFICER
AP State Waqf Board, Vijayawada.